క్లుప్తంగా

నేడు మెగా జాబ్ మేళా



మహబూబాబాద్: సూర్య చంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటలకు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కుమార్తె తేజస్వి, కుమారుడు సూర్య కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం వారు మాట్లాడారు. 70 పైచిలుకు కంపెనీలతో 2500 పైగా ఉద్యోగాలతో జాబ్ మేళా ఉంటుందన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ అర్హత ఉన్న నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెంకన్న, రవి పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ వేయాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం 5,089 పోస్టులతో వేసిన మినీ డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసి అన్నిపోస్టులతో కలిపి 22,089 పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పరీక్షలను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలని, మరో 6నెలల సమయం పొడిగించాలని, దరఖాస్తు ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, జావీద్, రవి పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా అనిల్‌కుమార్



నెల్లికుదురు: ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న మర్పకట్ల అనిల్‌కుమార్‌ను నియమించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు.

పీడిత ప్రజల పక్షపాతి బాలగోపాల్



నెహ్రూసెంటర్: మానవ హక్కుల వేదిక నాయకులు, పీడిత ప్రజల పక్షపాతి డాక్టర్ బాలగోపాల్ అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముల్కూరు జగ్గన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బాలగోపాల్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరన్న, సూర్యం, సత్యం, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, యాకయ్య, రంగయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గార్ల: మండలంలోని ముల్కనూరు హైస్కూల్‌లో పనిచేస్తూ డెంగీ జ్వరంతో మృతిచెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ సోమాని కుటుంబ సభ్యులకు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ చేతుల మీదుగా ఆదివారం రూ.84వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా, మండల అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, సతీష్‌రెడ్డి ఉపేందర్‌రెడ్డి, సీహెచ్ రమేష్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించాలి



బయ్యారం: తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసిన ఉద్యమకారులను గుర్తించాలని పలువురు ఉద్యమకారులు ఆదివారం ఇల్లందులో ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ కోసం పనిచేసి అనేక కేసులను ఎదుర్కొన్నామని తమకు న్యాయం చేయాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఎస్.శ్రీను, టి.శ్రీను, వెంకన్న, వీరభద్రం, యాలాద్రి, రామనాధం, కన్నయ్య, సదానందం, వెంకటయ్య పాల్గొన్నారు.

బొడ్డెమ్మ సందడి



నర్సింహులపేట: మండల కేంద్రంలోమహిళలు ఆదివారం బొడ్డెమ్మ ఆడి సందడి చేశారు. బతుకమ్మ పాటలతో అలరించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ఏఐటీయూసీలో చేరిన ఆశవర్కర్లు

నెహ్రూసెంటర్: ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటీ ప్రసాద్ అన్నారు. ఏఐటీయూసీలో ఆశవర్కర్ల చేరిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా నరాటీ ప్రసాద్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఆశ వర్కర్ల సేవలు మరువలేనివని, ప్రభుత్వం ఆశాల సేవలను గుర్తు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనం రూ. 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి కనీస అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆరోగ్యశాఖ మంత్రి చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం వంద మంది ఆశవర్కర్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి ఆధ్వర్యంలో సంఘంలో చేరారు. వారి సమస్యల పరిష్కారం కోసం నేడు చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, చిర్ర లక్ష్మీనర్సమ్మ, మంద శంకర్, పెరుగు కుమార్, తండ సందీప్, ఆశాలు రజిని, హసీనా, సరిత, రమ, కమలమ్మ, కల్యాణి, మాధవి, జ్యోతి, రేణుక, మమత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్: తండాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని మల్యాల, దామ్య తండా గ్రామాల పరిధిలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు అవుల కుమారివెంకన్న బానోత్ మీరాదామునాయక్ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, లూనావత్ అశోక్, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాస్కెట్ బాల్ ప్రాంగణంలో ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు జిల్లాస్థాయిలో మహిళ, పురుషుల విభాగంలో సీనియర్ బాస్కెట్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ముల్లంగి ప్రతాప్ రెడ్డి, కోచ్ కుమార్‌స్వామి ఆదివారం తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు ఒరిజినల్‌తో హాజరుకావాలని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17న కోదాడలో జరిగే సీనియర్ విభాగంలో అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 99852 33882 ఫోన్‌నంబర్‌ను సంప్రదించాలన్నారు.

తప్పుడు విధానాలను తిప్పికొట్టాలి

మరిపెడ: ప్రభుత్వ తప్పుడు విధానాలను తిప్పికొట్టాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు అన్నారు. మరిపెడలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాల మోసాలను కళారూపాల ద్వారా ఎండగట్టాలన్నారు. గ్రామగ్రామాన కమిటీలుగా ఏర్పడి ప్రజానాట్యమండలిని బలోపేతం చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా అర్జయ్య, ప్రధాన కార్యదర్శిగా జినుక రామ్మూర్తి, మరో పది మందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

హామీలు నెరవేర్చకుంటే పతనం తప్పదు



దీక్ష ప్రారంభిస్తున్న సోమయ్య

మహబూబాబాద్: ఇంటి స్థలాల హామీని నెరవేర్చకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని చేపట్టిన రిలే దీక్ష ఆదివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఈసందర్భంగా సూర్నపు సోమయ్య మాట్లాడుతూ.. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, 120 గజాల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, సీతారాం, యాకయ్య, శ్రీనివాస్, ఉమారాణి పాల్గొన్నారు.

దళితుల కుటుంబాల్లో వెలుగులు



పాలాభిషేకం చేస్తున్న నున్నా రమణ

డోర్నకల్: తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంతో దళితుల కుటుంబాల్లో వెలుగులు నిండాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ పేర్కొన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో 9 కుటుంబాలకు దళిత బంధు పథకం మంజూరు కావడంతో ఆదివారం గ్రామంలోని రెండు ఎస్సీ కాలనీలలో దళిత కుటుంబాలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్, ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున్, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, నాయకులు చంద్రం, నర్సింహరావు, అంజయ్య, నారాయణ, లక్ష్మణ్, అజీత్‌మియా పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



బీఎస్పీలో చేరుతున్న యువకులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట అసెంబ్లీ ఇన్‌చార్జ్ గుగులోత్ శేఖర్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం శేఖర్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యవకులు బీఎస్పీలో చేరారు. అనంతరం ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాంతోనే పేదల బతుకులు మారుతాయన్నారు. జిల్లాలో బీస్పీ బలోపేతానికి యువత కృషి చేయాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ దార ప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షుడు ఇసంపల్లి ఉపేందర్, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, ఈసీ సభ్యులు చాణిక్య, శ్రీను, నాయకులు బుచ్చిరాములు, రేవంత్ నాయక్, శ్రావణ్, వెంకన్న, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



ప్రసాద్‌కు నీళ్లు తాగిస్తున్న కానిస్టేబుల్

మహబూబాబాద్ రూరల్: మతిస్థిమితం లేని వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించి పోలీసులు మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట పత్తిపాకకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి మతి స్థిమితం కోల్పోయి శరీరంపై దుస్తులు లేక ఆహారం లేక రోడ్డుపై తిరుగుతున్నాడు. విషయాన్ని గమనించిన కానిస్టేబుళ్లు చందావత్ వీరన్న, దిడ్డి అనిల్ ఆదివారం అతడికి కొత్త దుస్తులు వేసి, ఆహారం తినిపించి, మంచి నీళ్లు తాగించి 108 వాహనంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. స్థానికులు వారిని అభినందించారు. నాయకుడు రఘు, శంకర్ మేస్త్రీ, హనుమంతు ఉన్నారు.

హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రామచంద్రునాయక్

కురవి: వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. గెలుపు తనదేని నియోజకవర్గ బాధ్యుడు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నేరడ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, నాయకులు వీరభద్రం, శ్రీనివాస్, మోహన్‌రావు, రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలు మంజూరు చేయాలి

నెహ్రూసెంటర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2018–19 సంవత్సరంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. ఆదివారం కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలను పత్తిపాకలో సంఘం జెండాను అల్వాల ఆనంద్ ఆవిష్కరించారు. అనంతరం దుడ్డెల రామ్మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి మహేందర్, నర్సింహారావు, వెంకన్న, భీమారావు, విక్రమ్ పాల్గొన్నారు.

బదిలీ హెచ్‌ఎంలకు ఘన సన్మానం



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని డీఈఓ రామారావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పరంకుశ రాజభాను చంద్ర ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో బదిలీలపై వెళ్తున్న సుమారు 30 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీరాములు, జనరల్ సెక్రటరీ రఘునందన్‌రావు, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న స్వామి

గూడూరు: గ్యారంటీ పథకాలను కార్యకర్తలు గడపగడపకు చేర్చాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన బ్లాక్, గ్రామ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యకర్తలు అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకూపాషా, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, బ్లాక్ ఉపాధ్యక్షుడు చందు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న ఇద్దరి మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

డోర్నకల్: రెండునెలల క్రితం విద్యుత్ స్తంభంపై నుంచి పడి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. కురవి మండలం బలపాలకు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు(30) మహబూబాబాద్‌లోని ఓ విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్నాడు. మండలంలోని చిలుకోడు గ్రామంలో గత ఆగస్టు 12న విద్యుత్ స్తంభంపై వైర్లను అమర్చే పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. రెండు నెలలుగా చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లు ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: మండలంలోని జగ్గుతండా శివారులోని చింతల్‌తండాకు చెందిన బానోతు కిరణ్(40) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ తండాకు చెందిన కిరణ్ మద్యానికి బానిసై వ్యవసాయ పనులకు వెళ్లక పోవడంతో భార్య మందలించింది. మనస్థాపానికి గురై శనివారం పురుగుల మందు తాగాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విచారణ జరపాలి

డోర్నకల్: పట్టణంలో ఆక్రమణకు గురైన దేవాదాయ, వక్ఫ్ భూములపై విచారణ జరపాలని బీజేపీ జిల్లా నాయకులు కాపరబోయిన సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆక్రమణకు గురైన భూములకు సంబంధించి సర్వే నంబర్లు, విస్తీర్ణంతో సహా పూర్తి వివరాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నాడు. జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కమిషన్ సభ్యులు సంబంధిత అధికాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయాలి

నెల్లికుదురు: నేడు నిర్వహించే ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎస్) రాష్ట్ర 8వ మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు అనిల్ కోరారు. ఆదివారం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రవీణ్, సంతోష్, మధు, రణదీర్ పాల్గొన్నారు.

పాలాభిషేకం

దంతాలపల్లి: రైతు పక్షపాతి ప్రధాని మోదీ అని డోర్నకల్ అసెంబ్లీ ఆశావహు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానోత్ ప్రభాస్‌నాయక్ అన్నారు. ములుగు జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేసినందుకు ఆదివారం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్, కన్వీనర్ తాడపూర్ల చందర్‌రెడ్డి మురళి, సాయి పాల్గొన్నారు

సన్మానం

కేసముద్రం: కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన అంబటి మహేందర్‌రెడ్డిని ఆదివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో కేసముద్రం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు పరమేశ్వర్, వోలం కృష్ణమూర్తి, యాకమూర్తి, యాకాంతం, మురళి, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

బీసీలు ఆర్థికంగా ఎదగాలి

గూడూరు: సీఎం కేసీఆర్ బీసీల ఎదుగుదలకు బీసీబంధు పథకం ప్రవేశపెట్టారని ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీసీ బంధు పథకం మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడు తంగెళ్లపల్లి సురేష్‌కు అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, ఎల్లయ్య, సారంగం, అశోక్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

మోకు దెబ్బ మండల అధ్యక్షుడి నియామకం



చిన్నగూడూరు: గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గణగాని వేణు గౌడ్‌ను నియమిస్తున్నట్లు మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వయం సమృద్ధి సాధించాలి

గంగారం: స్వయం సహాయక సంఘాలు స్వయం సమృద్ధి సాధించాలని బూర్క వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నీతిఆయోగ్ సమృద్ధి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గంగమ్మ మండల సమాఖ్య కమిటీ సీసీ విజయ, శ్రీరాములు, వీఓఏలు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లు

దంతాలపల్లి: అధిక డబ్బులు వసూలు చేస్తున్న భారత్ గ్యాస్ డీలర్లపై చర్య తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఉజ్వల పథకం ద్వారా వచ్చిన గ్యాస్ ధర రూ.603 ఉంటే రూ.1050, సాధారణ వినియోగదారుల గ్యాస్ ధర రూ.903 ఉంటే రూ.1250 వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పూర్ణచందర్‌రెడ్డి, మురళి, సాయి, రమేష్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

గంగారం: గంగారం రేంజర్ పరిధిలో మంజూరైన రూ.50కోట్లను డేటా ఆపరేటర్ సహకారంతో అటవీశాఖ అధికారులు దారి మళ్లించారని తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని తడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆగబోయిన రవి ఆదివారం డిమాండ్ చేశాడు.

హామీలను అమలు చేయాలి

మరిపెడ: పోరాడి సాధించుకున్న హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బెస్స సంపూర్ణ, కుమ్మరికుంట్ల జ్యోతి, రాములక్క, రామాదేవి, పుష్ప, నీలాబాయి పాల్గొన్నారు.

'దళితబంధు' కోసం ఆందోళన

బయ్యారం: దళితబంధు పథకంను వర్తింపజేయాలని కోరుతూ.. ఆదివారం బయ్యారంలో మండలంలోని ఉప్పలపాడు, లక్ష్మినర్సింహపురం గ్రామాలకు చెందిన దళితులు ఆందోళన నిర్వహించారు.

మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: జిల్లా కేంద్రంలో ఈనెల 12, 13వ తేదీల్లో జరగనున్న పీవైఎల్ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను ఆదివారం మండల కేంద్రంలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పైండ్ల యాకయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, అనిల్, రాము, సుమన్, సంతోష్ పాల్గొన్నారు.

యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా జాడి

గంగారం: మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా దిలీప్ చంద్ర జాడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

వీరన్న సన్నిధిలో పూజలు

కురవి: మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట సంఘం నాయకులు సంకా బద్రినారాయణ, సతీష్‌రెడ్డి, నిమ్మ వెంకటేశ్వర్లు, శివప్రసాద్ పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

దంతాలపల్లి: మండల కేంద్రం జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో ఆదివారం శరత్ కంటి ఆస్పత్రి హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీజ, కోఆర్డినేటర్ గుంశావళి, ఊర్మిళ పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు చోరీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని చెన్నకిష్టాపురం గ్రామానికి చెందిన రైతు అజ్మీర శ్రీను వ్యవసాయ బావి వద్ద రూ.30వేల విలువచేసే విద్యుత్ మోటారు చోరీకి గురికాగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని రూరల్ ఎస్సై రాంచరణ్ ఆదివారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కురవి: ఖమ్మం జిల్లా కారెపల్లి మండలం దుబ్బగుడేనికి చెందిన కోటేశ్వరనాయక్ శనివారం రాత్రి మహబూబాబాద్ నుంచి సొంత గ్రామమైన దుబ్బతండాకు వెళ్తుండగా, కంచర్లగుడెం మూలమలుపువద్ద బైక్ అదుపుతప్పింది. తలకు బలమైన గాయం కావడంతో 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. సమయానికి తీసుకువచ్చి ప్రాణాపాయం నుంచి రక్షించిన ఈఎంటీ రవిని, పైలట్ వీరన్నను కుటుంబ సభ్యులు అభినందించారు.

పాఠశాల నీటిసంపులో పాము కలకలం



దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నీటి సంపులో నాగుపాము ఆదివారం కలకలం సృష్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో విద్యార్థులకు నీటి సౌకర్యం కోసం నీటి సంపు నిర్మించారు. ఉదయం అటుగా వెళ్లే వారు సంపులో నాగుపామును చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. ఆదివారం సెలవు రోజు కాబట్టి విద్యార్థులకు పెనుప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

పథకాలు పార్టీలకతీతంగా అందజేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గార్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. మండలంలో దళితబంధు, బీసీబంధు, మైనారిటీ బంధు పథకాలను కేవలం అధికార పార్టీకి చెందిన లబ్ధిదారులకు మాత్రమే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంజూరు చేయడం తగదన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, కృష్ణమూర్తి, జనార్దన్ పాల్గొన్నారు.